# కర్టెన్ లెక్చర్స్ (4)

ఏవండీ మనం దేటుడే సినిమాలో లా ఆడుతూ పాడుతూ చెట్లచుట్టూ పరిగెడుతూ గమ్మత్తుగా ఎందుకుండ కూడదండీ? నాకు పాటల్ని ఎంచక్కా లైఫ్‌లో సెట్ చేయాలనుంటుంది, మాటవరసకి మీరు హాఫీసు కెళ్తున్నారనుకోండి.... అప్పుడు నేను డాబామీద నిలబడి శుభ్రంగాముస్తాబయి కంటికాసుల పేరు వడ్డాణం పెట్టుగుని - నాకు లేకపోతే మటుకు ఎరువుతెచ్చుకోముటండీ( సినిమావాళ్ళు కున్నాయా.

అవన్నీ ఎరువు సొమ్ములేగా! ఆఖరికి చిరునవ్వులగ్గర్నుంచి, సినిమా వాళ్ళు చిరునవ్వు నవ్వితే చిరునవ్వు నటిస్తున్నారా, మీ మొహం మీద వెలిగిస్తున్నారా- అని అడగాలనుంటుంది.ఎప్పుడూ నాకు? అన్నట్లు మీరు మీ తుక్కు సైకి లెక్కారనుకోండి.... అప్పుడు నేను ఎక్కడ? డాబామీద నిలబడి-

"సదా మాసి పోనీ స్మృతే నాకు వీడి

మనో వీణ నీవూ కానిపోయే దోయీ-"

అనిపాడితే చూసేవాళ్ళకెలాగుంటుంది. చాలా బావుంటుంది. కదండీ-

సదా మాసి పోనీ- అంటే మీరింట్లొ స్టాండ్ న వవిలేవన్నీ మాసిన చొక్కాలేగదా- అవే నాకు మాసిన స్మృతులు ...అందుకని అలాగన్నా. కొపగించుకోకండి, మీకూ ఓఛాన్స్ అందే పాడే ఛాన్స్ సెట్ చేసి యిప్పిస్తాగా- మీరు రోడ్డుమీద బయల్దేరగానే దారికడ్డం గేదెలు రిక్షాలు వస్తాయంటారా? రావంటారా! వస్తాయిగదా, రైట్! అలాంటప్పుడు ....

"లోకము దైవము ఏకమైపోయీ

మాకు ఎడబాటులైనా. అని కొంచెంసేపు సైకిలు త్రొక్కండి, గేదెలు కదలవు, రిక్షావాళ్లు మనుషులు రోడ్డు కడ్డం వస్తారు. అప్పుడు నిశ్వసించండి- నిట్టూర్చకండి, నిశ్వసించి ...

"ఏదారిలేదాయె నాకీజగాన-అశతారా

పథాన" అని పాడుకోండి. చూశారా నేను మన లైప్‌లో మ్యూజిక్ ఎలా సెట్ చేస్తున్నానో! ఇంకా చూడండి తమాషాలు- మీ

సైకిలు పార్కు పక్కనుంచి వెళ్తోందనుకోండి అప్పుడు మీరు కళ్ళు కాలవలు మురికి గుంటలలో పడకుండా కిందకే చూస్తూ-

"చివురులవాగి

తీవెలనూగి

పూవులు ఘుమ ఘుమ నవ్వగా

వనియంతా పరిమళించెనె

మనసెంతో పరవశించెనె అనిపాడాలి. దాలీ పార్కు దాటాక ఎవరైనా పూలు అమ్ముకునేవాడు కనపడితే అక్కడ అగి చేమంతులో సన్నజాజులో మల్లెలో సంపెంగలో బేరమాడుతూ అప్పుడు పూలగురించి పాడకండి. అప్పుడు అప్పుడు....

కలవరమాయె మదిలో నా మదిలో

కన్నులలోన కలలేఆయే

మనసే ప్రేమ మందిరమాయె" అని పాడితే బాగుంటుంది. కాని పూలమ్ముకునేవాడుకూడా మీతో కలిపి డ్యూయట్ పాడితే ప్రమాదం. మరో చిక్కు....చిల్లర జాగ్రత్తగా లెక్కపెట్టుకోండి.

ఆ టైముకి నే నిక్కడ అలారం పెట్టుకుని రడీగా వుండాలి. తరువాత ఫ్రేములో నేను పాడాలిగా-యిక్కడ నేను రుబ్బురోలు కడుగుతూ వుంటాను. మీకు నచ్చకపోతే పిండి జల్లిస్తూనో, మిరపకాయలకు ముచికలుతీస్తూనో లేదా చింతపండు పిక్కలుతీస్తూనో ..

"నాలోయేమొ నవభావనగా

మెల్లనవీణ మ్రోగిందీ....

నాలోయేమొ నవరసరాగం

పిల్లనగ్రోవి ఊదింది" అనిపాడ్తాను సరా .. సీను బ్రహ్మాండంగా సెట్ అయింది.

అప్పుడు మీరు ఏ గవర్నరుపేట సెంటరు లోనో. లబ్బీపేట, బందరురోడ్డుమీదో వుంటారు. ముందు లారీక్రింద పడకుండా చూసుకోండి. తరువాత చేయి వూపుతూ-

"ఈ జాబిలి ఈ వెన్నెల ఈమలయా నిలమూ

విరహములో వివరాలను విప్పి చెప్పెనే....। అని కాస్త ధైర్యంగా పాడండి. ఉదయపుఎండ బెజవాడఅని భయపడకండి. ఆ రోడ్డుమీద మీరు లారీలను. బస్సులను, రిక్షాలను తప్పుకోలేక క్రింద పడ్డారనుకోండి. అప్పుడు చుట్టూ మూగిన ప్రేక్షకులు.

"ఎంత లేతవలపులో. ఎంతచాటు మోహములో" అని పాట పూర్తిచేస్తారు. పడితే సైకిలుషాపు దగ్గర కాని కిల్లీకొట్టు దగ్గర కానీ పడండి. సోడా రడీగా వుంటుంది. షాపువాడు మీ సైకిలును మరమ్మతు చేస్తాడు, అది అంతే. లైఫ్ యీజ్ లైక్ దట్।

సాయంత్రం మీరు ఆఫీసునించి ఇంటికి డోక్కు-పోయిన మొహంతో ఉస్సు రస్సురంటూ వస్తూంటారు. మీ వెనకాల లారీ "మనో జవం మారుతతుల్య వేగం" అన్నట్లుగా వస్తూంటుంది. క్లోజప్పులో మీరూ మీ వెనక లారీ. అప్పుడు ఓ ముష్టివాడు పెద్ద ఏక్టరే యిప్పుడు చిన్న చిన్న వేషాలతో సరిపెట్టుకునే బాపతు. సీను దద్దరిల్లేలా పాడుతూ వుంటాడు.

"బాధలన్నీ పాత గాధలై పోవునే
వంతలన్నీ వెలుగు పుంతలో మాయునే
ఏలాగో ఓలాగు యీరోడ్డు దాటెనా"

ఈ పంజరపు బ్రతుకు యిక నీకు తీరునే- అప్పుడు యిక్కడ మన డాబాలో నేను చింతపండు ఎండబెట్టినది బస్తాలో కెత్తుతూ వుంటాను. అప్పుడు పెద్దగాలి వీస్తుంది. ఉరుములు ఉరుముతాయి. హరికేన్ లాంతర్లు కొండి గుడ్డి దీపాలు యిటూ అటూ వూగుతూ వుంటాయి. నేను ఒక నల్లచీర తెచ్చి కట్టుకుని మేడ మీద కొచ్చేసరికి చింతపండు యిటూ అటూ ఎగిరిపోతూ వుంటుంది. అప్పుడు నా మీద వర్షం టప టప పడిపోతుంది. ఆ వర్షంలో.

"ఔనా కలయేనా! నాటి కథలు వ్యథలేనా
నీటిపైన అలలేనా-

బావ నాకు కరవేనా బ్రతుకు యింక బరువేనా! అని పాడేస్తా. పాడేసి ధామ్మని పడిపోతా డాబామీద. అదే టయాముకి మీరు సైకిలుని ఏ చెట్టుకో గుద్దించి ఆ కాగితాలు సంచి అక్కడే రోడ్డుమీద పారేసి బురదలో కాళ్ళు ఎత్తి ఎత్తి వేస్తూ

విడిచివచ్చే వేళ సెలవని
అడుగనైనా అడుగలేదనీ
ఎంతగా నిందించెనో

ఏమనుచు దుఃఖించెనో: అని సారో హీరో పాడు అభినయిస్తారు. అప్పుడు కొండమీద చంద్రుడు ఉదయిస్తాడు. అక్కడ రోడ్డు మీద జాలరివాళ్ళకు వలలో మీరు చిక్కుతారు.

జాలరివాళ్ళడాన్స్ పోలీసు గ్రవుండ్సులో పెట్టాక మీకో పాటుంటుంది.

కరిగునవే తారకలూ

మోముదాచె రేరాజు

రగులునే నా మదిలో

ఏదో తీరనిబాధ

విధి బలీయమని తెలుసూ తెలుసునాకు నీ మనసూ తనువులు వేరైనా మన మనసొకటేగా. తెలిపొస్తూ వుంటుంది. పోతూవుంటుంది. అప్పుడు మిమ్మల్ని పడవలో వేసి పడవను లారీలో వేసి లాక్కొస్తారు. మనవీధికి

వీడినా వెనుకాడినా వెనుచీకటేగా జగానా

చీకటే యీ జగానా" అనిమీరు కళ్ళుమూసుకు పాడ్తారు.

పడవ మన డాబా మీదికి వస్తుంది.

చుట్టూ మబ్బులు.మబ్బుల్లో కూచిపూడిడాన్స్ అడ్వాన్సయాక నేను మీతో మాట్లాడను. చందమామ పైకొస్తాడు. ముందుగా మీరే పాడాలి. హార్లిక్సు ఇంజక్షన్లూ తలకు పట్టీలు అవీ వుంటాయి.

"చెలునిగనీ నిజమిదని తెలుపుమ ఓజాబిలీ

నిరతమని తలచినా-ప్రేమ సుధావాహినీ

ఎండమావులా యెననీ- చెలునిగనీ నిజమిదనీ" ఇంకా అపార్థం తొలక్కపోతే అప్పుడు మీరు పడవలోలేచి నిలబడి-

"పలుక రాదటే చిలుకా పలుక రాదటే

ఎరుగని వారమటే మొగమెరుగని వారమటే" అని పాడ్తారు. మీ పాట పూర్తవకుండానే నేను మెట్లుదిగి

"నిను బాసి పోవుదానా కొనుమా సలాము ఖైస్

ఏ నాటికయినా లైలా నీదే నటన్నదసుమా" అని తల ఆరబెట్టుకుని కంచంలో అన్నం వడ్డిస్తాను. పౌడిచీర కట్టుగుని. మీరు పట్టీలు అవీ వూడదీసేసి సైకిలుకు తాళంవేసి మీదకొస్తారు.

కలిసి ఉల్లిపాయ పులుసు అన్నం వేడి వేడిగా తింటాం. మళ్ళీ మర్నాడు మరో దృశ్యం....వద్దా- యీ సినిమా బాగులేదా- నా డైరక్షన్- అయ్యో బాక్సాఫీస్ హిట్ అవుతుందండీ ఏడిసినట్టుంటుందంటారా! ఐడోంట్ కేర్-

ఆల్ రైట్ మీ వెరస్ చెప్పండి. చూద్దాం.